TGTEL/26/A0372

# మన మహతి న్యూస్

## తెలుగు దిన పత్రిక

ఎడిటర్ :డాక్టర్. ప్రకాష్ జాదవ్ | ఆదివారం మే 17, 2026 | సంపుటి : 01 | సంచిక : 108 | పేజీలు 5 | వెల-2/- | MANAMAHATINEWS.COM

# పెట్రో ధరల పెంపు.. ప్రజల నెత్తిన పిడుగు




- ఈ నిర్ణయంతో అనేక రంగాలపై వ్యతిరేక ప్రభావం
- ధరల పెంపు దారుణం అంటూ ఎక్స్‌లో సిఎం రేవంత్ పోస్ట్

**హైదరాబాద్,మే16 :** పెట్రో ధరల పెంపు వల్ల నిత్యావసరాల ధరలు పెరిగి సామాన్యుల పాలిట పిడుగుపాటు అవుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై స్పందించారు. నరేంద్ర మోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం తాజాగా తీసుకున్న పెట్రోల్, డీజిల్ ధరల పెంపు నిర్ణయం ఏ మాత్రం సమర్థనీయం కాదని సోషల్ మీడియా ఎక్స్ వేదికగా అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం అనేక రంగాలపై వ్యతిరేక ప్రభావం చూపుతుందని తెలిపారు.మోదీ ప్రభుత్వ అసమర్థ పాలన, అనాలోచిత విధానాల కారణంగా దేశ ఆర్థిక వ్యవస్థ కుదేలైందని సీఎం విమర్శించారు. ఆత్మనిర్భర్ కేవలం ఓట్లు రాల్చే నినాదమే తప్ప.. ఫలితాలు తెచ్చిన పాలసీ కాదన్నది తేలిపోయిందని సీఎం అన్నారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలు దెబ్బతిన్నాయని... యువత ఉపాధికి గ్యారెంటీ లేని పరిస్థితి దాపురించిందని వ్యాఖ్యానించారు. రైతుల ఆదాయాలు రెట్టింపు చేస్తామన్న హామీ ఒట్టి మాటగా మిగిలిందన్నారు. గత పదేళ్లుగా రూపాయి విలువ పతనమవుతూ వస్తోందని... ఇప్పుడు ఆ పతనం పరాకాష్ఠకు చేరిందని అన్నారు. ఈ పరిస్థితుల్లో ఇరాన్ - ఇజ్రాయిల్ యుద్ధాన్ని సాకుగా చూపి పెట్రోల్, డీజిల్ రేట్లను పెంచడం సామాన్యుల నడ్డి విరచడమే అంటూ విరుచుకుపడ్డారు. ప్రపంచంలో భారత్‌ను మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిపామని ఘనంగా ప్రకటించుకుంటున్న మోదీ ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని ఎలా సమర్థించుకుంటుందని రేవంత్ ప్రశ్నించారు. ఇటీవల జరిగిన నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంత ఎన్నికలకు ముందు మోదీ ప్రభుత్వం 'పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెంచం' అని పదే పదే ప్రకటించిందని గుర్తుచేశారు. ఫలితాలు వచ్చి పది రోజులు కూడా గడవకముందే రూ.3 కు పైగా ధరలు పెంచడం ప్రజల నమ్మకాన్ని వంచించడమే అని అన్నారు. కేవలం ఓట్ల కోసం, ఎన్నికల్లో విజయం కోసం మోదీ అబద్దాలు చెబుతారని ప్రజలు భావిస్తున్నారని... ఇది విశ్వాస ఘాతుకం అవుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోలు, డీజిల్ ధరలను తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ రేవంత్ రెడ్డి ఎక్స్‌లో పోస్ట్ చేశారు.





# నెదర్లాండ్స్ పర్యనటలో ప్రధాని మోడీ

## మోడీకి ప్రవాసభారతీయులు ఘన స్వాగతం

- సెమీ కండక్టర్ల విషయలంఓ భారత్ దూసుకెళ్తోందని వెల్లడి
- యూనికార్న్ సంస్థలు వందకు చేరాయని ప్రకటన
- మన సంస్కృతీసంప్రదాయాలు చిరస్మరణీయమని కితాబు





**న్యూఢిల్లీ,మే16** సెమీకండక్టర్ల విషయంలో భారత్ కీలక ముందడుగు వేసిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. భారతదేశం అభివృద్ధిలో దూసుకెళ్తోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. డిజిటల్ చెల్లింపుల్లో ప్రపంచంలోనే భారత్ అగ్రస్థానంలో ఉందని చెప్పారు. దేశంలో ప్రస్తుతం నెలకు 20 బిలియన్ డాలర్ల డిజిటల్ ట్రాన్సాక్షన్లు జరుగుతున్నాయని తెలిపారు. భారత్‌లో ఒకప్పుడు కేవలం 4 యూనికార్న్ సంస్థలే ఉండేవని.. ప్రస్తుతం అవి 100కు చేరాయన్నారు. సెమీకండక్టర్ల అంశంలోనూ భారత్ ముందడుగు వేసిందని.. ఆ దిశగా పనులు కూడా జరుగుతున్నాయని పేర్కొన్నారు. నెదర్లాండ్స్ పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ.. ది హేగ్ నగరంలో ప్రవాస భారతీయులను కలిశారు. వారితో మాటామంతీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఐలపై ప్రశంసలు కురిపించారు. లక్ష్యాలను అధిగమించి వారు పని చేస్తున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రధానికి ఘనస్వాగతం లభించింది. ప్రవాస భారతీయులతో కరచాలనం, మాటామంతీ నిర్వహించారు. నెదర్లాండ్స్ నాయకత్వంతో ఎప్పుడు మాట్లాడినా ప్రవాస భారతీయులను ఎంతో ప్రశంసించేవారని ప్రధాని గుర్తు చేసుకున్నారు. హేగ్ నగరం భారతీయ స్నేహానికి సజీవ చిహ్నంగా మారిందన్నారు. కాలం మారినా.. భారతీయ సంస్కృతి మారలేదని కొనియాడారు. ఈ సందర్భంగా ఈయూ దేశాలనుద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. డిజిటల్ చెల్లింపుల్లో భారత్ అగ్రస్థానంలో ఉంది. నెలకు 20 బిలియన్ డాలర్ల విలువైన డిజిటల్ చెల్లింపులు జరుగుతున్నాయి. భారత్‌లో ఒకప్పుడు కేవలం 4 యూనికార్న్ సంస్థలే ఉండేవి. ఇప్పుడు 100కిపైగా ఉన్నాయి. భారత్‌లో సెమీ కండక్టర్ ప్లాంట్ల పనులు జరుగుతున్నాయి. మేడిన్ ఇండియా చిప్‌లు తయారవుతున్నాయి. ఏఐ సమ్మిట్, జీ20 సమావేశాలను విజయవంతంగా నిర్వహించగలిగాం. భారత్‌లో 90 కోట్ల మంది ఓటర్లుగా నమోదయ్యారు. 2024 లోక్ సభ ఎన్నికల్లో 64 కోట్ల మంది ఓటు వేశారు.

02



## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక

- » 18నుండి 23వరకు క్రీడా పర్యాటక వారోత్సవాలు
- » జిల్లా కలెక్టర్లతో సిఎస్ టెలీకాన్ఫరెన్స్

**హైదరాబాద్,మే16 :** ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈనెల 18 తేదీ నుండి 23వ తేదీ వరకు నిర్వహించే యువజన, క్రీడా, పర్యాటక వారోత్సవాలను విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.

2 లో



## హైదరాబాద్‌లో డ్రగ్స్ ముఠా గుట్టురట్టు

**హైదరాబాద్:** నగరంలో మరోసారి డ్రగ్స్ కలకలం రేపాయి. మెహదీపట్నంలో భారీగా ఎండీఎంఏ డ్రగ్స్‌ను పట్టుకున్నారు. ప్రధాన నిందితుడు శుభమ్ సహా 8 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి 137 గ్రాముల ఎండీఎంఏ స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్‌తో పాటు వోల్వో కారు, ప్యాకింగ్ మెటీరియల్, 9 మొబైల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.




మిగతాది 2లో


### పెట్రోల్ ధరల పెంపుతో

## సామాన్యులపై భారం

» హైదరాబాద్‌లో సిపిఎం నిరసన ప్రదర్శన

**హైదరాబాద్,మే16 :** పెట్రోల్, డీజిల్ ధరల పెంపుతో సామాన్యులపై నేరుగా ప్రభావం పడుతుందని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ.రాఘవులు అన్నారు. పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై శనివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం వద్ద సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. మోదీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలు నశించాలి. పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలి అంటూ నినాదాలు చేశారు.

## నేపాలీ దంపతుల అరెస్ట్.. 72గంటల్లో జవహర్‌నగర్ చోరీ కేసు ఛేదించిన పోలీసులు



2లో..

**హైదరాబాద్:** సికింద్రాబాద్‌లోని జవహర్‌నగర్‌లో జరిగిన చోరీ కేసును పోలీసులు ఛేదించారు. వృద్ధ దంపతులను కట్టేసి ఇంట్లో చోరీ చేసిన నేపాలీ ముఠాలో కీలక నిందితులను అరెస్ట్ చేశారు. ఈ నెల 12న జరిగిన చోరీలో నేపాలీ దంపతులు మమత, రమేశ్‌తోపాటు సబీనాను అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుంచి బంగారం, వెండి, నగదును స్వాధీనం చేసుకున్నారు. 8 మంది నేపాలీ ముఠా సభ్యులు చోరీ చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసు వివరాలను మల్కాజ్‌గిరి సీపీ సుమతి మీడియాకు వెల్లడించారు.

## నీట్ పేపర్ లీక్ వ్యవహారం

- ధర్మేంద్ర ప్రధాన్‌ను తొలగించండి
- మోడీని డిమాండ్ చేసిన రాహుల్



**న్యూఢిల్లీ,మే16 :** సంచలనం సృష్టించిన 'నీట్' ప్రశ్నాపత్రం లీక్‌కు సంబంధించి కేంద్రంపై లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ శనివారంనాడు విమర్శలు కొనసాగించారు. తక్షణం కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్ట్ పెట్టారు. ప్రశ్నాపత్రాల లీకేజీతో 22 లక్షల మంది నీట్ విద్యార్థులు నష్టపోయారని, అయినప్పటికీ ప్రధాని దీనిపై పెదవి విప్పడం లేదని విమర్శించారు. ధర్మేంద్ర ప్రధాన్‌ను తక్షణం తొలగిస్తారా?




2లో..

## మహిళల ఆర్థిక స్వావలంబనకు తోడ్పాటు

- నమ్మకమైన బ్యాంక్‌గా స్త్రీనిధి ఎదగాలి
- మంత్రి సీతక్క సూచన

**హైదరాబాద్,మే16 :** ఉద్యోగులు హక్కులతో పాటు విధులు కూడా గుర్తుంచుకోవాలని మంత్రి సీతక్క సూచించారు. స్త్రీనిధి సంస్థను అందరం కాపాడుకోవాలన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు స్త్రీనిధి తోడ్పాటు అందిస్తోందని వెల్లడించారు. మైక్రో ఫైనాన్స్ బాధల నుంచి మహిళలకు విముక్తి కోసం స్త్రీనిధి ఏర్పాటయిందని తెలిపారు.

## పోలీసులకు లొంగిపోయిన భగీరథ

- లాయర్ల సమక్షంలో అప్పగించానన్న బండి
- నార్సింగ్ వద్ద అదుపులోకి తీసుకున్నట్లు పోలీసుల వెల్లడి



**హైదరాబాద్,మే16 :** పోక్సో కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న బండి సాయి భగీరథ్ ఎట్టకేలకు పోలీసుల ఎదుట లొంగిపోయారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ తన కుమారుడు భగీరథ్‌ను అడ్వకేట్ల సమక్షంలో పోలీసులకు అప్పగించారు. చట్టం మీద గౌరవంతోనే భగీరథ్‌ను పోలీసులకు అప్పగించినట్లు ఆయన తెలిపారు. చట్టం ముందు అందరూ సమానమే.. చట్టానికి అందరూ లోబడి ఉండాల్సిందే అని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ..'నా కుమారుడు భగీరథ్‌పై పోక్సో కేసు ఆరోపణలు వచ్చాయి. చట్టాలపై ఉన్న గౌరవంతో అడ్వకేట్ల ద్వారా పోలీసుల విచారణకు అప్పగించాను. నేను ఇంతకు ముందే చెప్పా.. చట్టం ముందు నా బిడ్డ అయినా, సామాన్యుడైనా సమానమే. అందరం చట్టాలకి లోబడి ఉండాల్సిందే. మా అబ్బాయి ఏ తప్పూ చేయలేదని పదేపదే చెబుతున్నాడు. వాస్తవానికి ఫిర్యాదు రాగానే స్టేషన్‌లో అప్పగిద్దామని అనుకున్నా. లాయర్లను సంప్రదించి మా వద్ద ఉన్న ఆధారాలను నా కుమారుడు వారి ముందుంచాడు.

02

## నెదర్లాండ్స్ పర్యనటలో ప్రధాని మోడీ

మొదటిపేజీ తరువాయి

ఈయూ దేశాల జనాభా మొత్తం కలిపినా 64 కోట్ల మంది కూడా లేరని మోదీ తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ.. 'ఇంతటి ప్రేమ, ఉత్సాహాన్ని చూసి నెదర్లాండ్స్‌లో ఉన్నానన్న సంగతి ఒక్క క్షణం మర్చిపోయాను. భారతదేశంలోనే ఓ ఉత్సవానికి హాజరైనట్లు అనిపించింది. భారత స్నేహానికి ది హేగ్ సజీవ చిహ్నంగా మారిందని అనిపిస్తోంది. నేను నెదర్లాండ్స్ నాయకత్వంతో మాట్లాడిన ప్రతిసారీ వారు ప్రవాస భారతీయులను ప్రశంసిస్తూనే ఉంటారు.

నెదర్లాండ్స్ సమాజానికి, ఆర్థిక వ్యవస్థకు మీరు చేసిన సేవకు ప్రతి భారతీయుడు గర్వపడుతున్నాడు. మీ పూర్వీకులు ఇక్కడికి వచ్చినప్పుడు ఎన్నో విషయాలను వదిలేశారు. కానీ కొన్ని విషయాలు ఎల్లప్పుడూ వారితోనే ఉండిపోయాయి. భారతదేశ మట్టి పరిమళం, పండుగల జ్ఞాపకాలు, భక్తి గీతాల రాగాలు, పూర్వీకులు అందించిన విలువలు వారితోనే ఉన్నాయి. కాలక్రమేణా ఎన్నో సంస్కృతులు కనుమరుగయ్యా యనే వాస్తవానికి మానవ చరిత్రే సాక్ష్యం. కానీ భారతదేశ విభిన్న సంస్కృతి ఇప్పటికీ మన ప్రజల హృదయాల్లో బలంగా ఉంది. తరాలు మారాయి, దేశాలు మారాయి, పరిసరాలు మారాయి, కానీ కుటుంబ విలువలు, మనం ఒక సమూహానికి చెందినవారమనే భావన ఎన్నడూ మారలేదు. సరిగ్గా 12 ఏళ్ల క్రితం ఇదే రోజున, 2014 మే 16న లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. దశాబ్దాల తర్వాత భారతదేశంలో సంపూర్ణ మెజారిటీతో స్థిరమైన ప్రభుత్వం ఏర్పడింది. అప్పటి నుంచి కోట్లాది మంది భారతీయుల నమ్మకం నన్ను ఆగనివ్వదు, అలసిపోనివ్వదు' అని చెప్పుకొచ్చారు.

### పెట్రోల్ ధరల పెంపుతో

## సామాన్యులపై భారం

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధాన్ని ఆపేలా కృషిచేయాలని డిమాండ్ చేశారు. మోదీ చెబుతున్న పొదుపు మంత్రంతో దేశాభివృద్ధి ఎలా సాధ్యమని ప్రశ్నించారు. గ్యాస్ ధరల పెంపుతో ఇప్పటికే అనేక పరిశ్రమలు మూతపడి కార్మికులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.దేశం నేడు తీవ్రమైన దుర్భర పరిస్థితిలో ఉందని చెప్పారు. నేరం చేసేవాడు ఒకడైతే ప్రజలకు శిక్ష వేసే పరిస్థితి నేడు నెలకొందని ఆరోపించారు. అమెరికా, ఇజ్రాయిల్ యుద్ధం ఆగితే ఈ ధరలు పెంచాల్సిన అవసరం ఉండదన్నారు. అయితే, ప్రధాన మంత్రి మోడీ యుద్ధ నివారణ చర్యలు తీసుకోకుండా, అమెరికాకు దాసోహం అయిపోయి ట్రంప్‌నకు

సాష్టాంగ నమస్కారం చేస్తూ ప్రజలు ధరలను భరించాలని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, కేంద్ర కమిటీ సభ్యులు జ్యోతి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి నాగయ్య, పాలడుగు భాస్కర్, మల్లు లక్ష్మి, బండారు రవికుమార్, సీనియర్ నేత డీజీ.నర్సింహారావు, రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పోలీసులకు లొంగిపోయిన భగీరథ

మొదటిపేజీ తరువాయి

వాటిని చూసి కేసు కొట్టేస్తారని.. బెయిల్ తప్పకుండా వస్తుందని లాయర్లు చెప్పారు. అందుకే కొంత జాప్యం జరిగింది. ఈరోజు కూడా బెయిల్ వస్తుందనే లాయర్లు చెబుతున్నారు. అయితే ఇంకా జాప్యం చేయడం సరికాదని అనుకున్నా. ఆ ఉద్దేశంతో మా అబ్బాయిని తీసుకొచ్చి లాయర్ల ద్వారా విచారణ కోసం అప్పగించాను. న్యాయ వ్యవస్థపై సంపూర్ణమైన నమ్మకం ఉంది. సోమవారం నాడు కోర్టు ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉన్నప్పటికీ.. న్యాయ వ్యవస్థపై ఉన్న గౌరవంతో ఇంకా ఆలస్యం కావొద్దని విచారణకు అప్పగించా' అని తెలిపారు. అయితే పోలీసుల కథనం మరోలా ఉంది. నార్సింగ్ పోలీస్ అకాడమీ సమీపంలో భగీరథను అదుపులోకి తీసుకున్నామని చెబుతున్నారు. అక్కడి నుంచి అతడిని పేటబషీరాబాద్ స్టేషన్‌కు తరలించామని డిసిపి రమేశ్ రెడ్డి వెల్లడించారు.

## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక

మొదటిపేజీ తరువాయి

మే 18 నుండి 23 వ తేదీ వరకు నిర్వహించే కార్యక్రమాల నిర్వహణపై స్పెషల్ సిఎస్ లు జయేష్ రంజన్, వాణి ప్రసాద్ లతో కలసి శనివారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువతలో క్రీడా స్ఫూర్తి, దేహదారుఢ్యం, సామాజిక చైతన్యం, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకై ఈ కార్యక్రమాలను

చేపట్టినట్టు తెలిపారు. అదేవిధంగా పర్యాటక ప్రాంతాలపై ప్రజల్లో పెద్ద ఎత్తున చైతన్యం కల్పించాలని, పర్యాటక ప్రాంతాలను ప్రజలు సందర్శించేలా తగు చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రధానంగా స్పోర్ట్స్ కార్యక్రమాలను రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలో నిర్వహించాలన్నారు. ప్రతీ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు, యువజన సంఘాలను భాగస్వామ్యం చేయాలన్నారు. ఈనెల 18న నిర్వహించే 'ఫిట్- తెలంగాణా థీమ్ తో రాష్ట్ర , జిల్లా కేంద్రాలలో 5ఐ రన్, అదేవిధంగా అన్ని మండల కేంద్రాలలో వ్యాకథాన్, యోగ తదితర కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. తెలంగాణలో పర్యాటక రంగానికి ఉన్న అపారమైన అవకాశాలను ప్రపంచానికి చాటి చెప్పేందుకు ఈ వారోత్సవాలు దోహదపడతాయని, దీనిలో భాగంగా ఈ వారం రోజులు రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని అన్ని మ్యూజియంలలో ఉచిత ప్రవేశం కల్పించనున్నట్టు వెల్లడించారు. అదేవిధంగా జిల్లాల్లో కొనసాగుతున్న ధాన్యం కొనుగోళ్లపై కూడా జిల్లా కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ధాన్యం కొనుగోళ్లలో ఎక్కడ జాప్యం లేకుండా, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.

## నీట్ పేపర్ లీక్ వ్యవహారం

మొదటిపేజీ తరువాయి

స్వయంగా ప్రధానమంత్రే ఇందుకు బాధ్యత వహిస్తారా? అని ప్రశ్నించారు. 'మోదీ జీ... ధర్మేంద్ర ప్రధాన్‌ను ఇప్పుడే తొలగించండి' అని ఆ ట్వీట్‌లో రాహుల్ పేర్కొన్నారు. వైద్యకళాశాలల్లో అడ్మిషన్ల కోసం మే 3న నిర్వహించిన నేషనల్ ఎలిజిబిలిటీ-కమ్-ఎంట్రన్స్ పరీక్షలో అవకతవకలు వెలుగుచూడటంతో దీనిని రద్దు చేశారు. దీంతో దేశంలోని నలుమూలల నుంచి విమర్శలు వెల్లువెత్తాయి. జూన్ 21 తిరిగి పరీక్షలు నిర్వహిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. దీనిపై రాహుల్ విమర్శలు గుప్పిస్తూ, నీట్ పరీక్షల కోసం రెండేళ్ల పాటు 22 లక్షల మంది విద్యార్థులు రేయింబవళ్లూ కష్టపడ్డారని, వారి కఠోర శ్రమ బూడిదలో పోసిన పన్నీరయిందని అన్నారు. పరీక్షలకు రెండ్రోజుల ముందే నీట్ పేపర్ వాట్సాప్‌లో డిస్ట్రిబ్యూట్ అయిన విషయం యావద్దేశానికి తెలుసునని చెప్పారు. దీనితో తనకెలాంటి సంబంధం లేదని ధర్మేంద్ర ప్రధాన్ చెబుతున్నారని అన్నారు. ఆర్‌ఎస్ఎస్, బీజేపీ, యూనివర్సిటీ అధికారుల కుమ్మక్కు కావడం వల్లే విద్యావ్యవస్థకు తీవ్రనష్టం జరిగిందని ఆరోపించారు. ప్రతిభ ఆధారంగా కాకుండా సైద్ధాంతిక

అనుబంధాల ఆధారంగానే వైస్ ఛాన్స్‌లర్ల నియామకాలు జరుగుతున్నాయని అన్నారు. వైస్ ఛాన్స్‌లర్ కావడానికి ఎలాంటి సబ్జెక్ట్ నాలెడ్జ్ అవసరం లేదని, ఆర్‌ఎస్ఎస్‌కు చెందిన వారైతే చాలని, ఈ విషయం యావద్దేశానికి తెలుసునని అన్నారు. ఆర్‌ఎస్ఎస్ ఐడియాలజీ లేకుంటే ఎప్పటికీ వైస్ ఛాన్స్‌లర్లు కాలేరని అన్నారు. దేశంలో 80 సార్లు పేపర్ లీక్‌లు జరిగాయని, రెండు కోట్ల మంది యువత భవిష్యత్తు నాశనమైందని లెక్కలు చెప్పారు. పేపర్ లీకేజీలకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ధర్మేంద్ర ప్రధాన్‌ను పదవి నుంచి తొలగించాలని మరోసారి డిమాండ్ చేశారు.

## మహిళల ఆర్థిక స్వావలంబనకు తోడ్పాటు

మొదటిపేజీ తరువాయి

ఇప్పటివరకు రూ.24 వేల కోట్ల రుణాలు పంపిణీ చేసిన స్త్రీనిధి అని చెప్పారు. 32 లక్షల మహిళలకు రుణాలు అందించిందని స్పష్టం చేశారు. తెలంగాణ మహిళలకు నమ్మకమైన బ్యాంక్‌గా స్త్రీనిధి ఎదగాలన్నారు. ఇతర రాష్ట్రాలు కూడా తెలంగాణ స్త్రీనిధి మోడల్‌ను అనుసరిస్తున్నాయని.. మహిళల ఆర్థిక స్వావలంబనకు తోడ్పడుతున్న స్త్రీ నిధి బ్యాంక్‌పై కొందరు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. తప్పుడు ఆరోపణలు వస్తే వెంటనే వెరిఫై చేసి చర్యలు తీసుకుంటున్నామన్నారు. అప్పుడు ఆరోపణలతో సంస్థ ప్రతిష్ట దెబ్బతినకూడదని మంత్రి వివరించారు. మహిళల అభివృద్ధే సమాజ అభివృద్ధికి పునాది అని చెప్పారు. చిన్న వ్యాపారాలు, గృహాధారిత ఉపాధికి ప్రభుత్వం ప్రోత్సాహం అందింది. ఆదివాసీ మహిళల ఉత్పత్తులకు మార్కెటింగ్ అవకాశాలు కల్పిస్తున్నాం. స్త్రీనిధి మహిళల కోసం మహిళల ఆధ్వర్యంలో నడిచే సంస్థ. స్త్రీనిధిని కాపాడుకోవాలి. ఉద్యోగ అనుకూల ప్రభుత్వం మా ప్రభుత్వం. స్త్రీ నిధి ఏర్పాటులో, దాన్ని విజయవంతం చేయడంలో కృషిచేసిన విద్యాసాగర్ రెడ్డికి అభినందనలు. నూతన నాయకత్వంలో ఈ సంస్థ మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నానని మంత్రి సీతక్క వెల్లడించారు.

## హైదరాబాద్‌లో డ్రగ్స్ ముఠా గుట్టురట్టు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్స్ టాస్క్‌ఫోర్స్, మెహదీపట్నం పోలీసులు పక్కా సమాచారం ఆధారంగా ఆపరేషన్ నిర్వహించారు

నిందితుల్లో శుభమ్ కుమార్ మిశ్రా ఏ1 కాగా, A2 సోహమ్ నాయక్, A3 కలంగి రాజేష్, A4 ముంతున్ కుమార్ మరియు A8 అబ్దుల్ షాబాజ్ బాలానగర్ ప్రాంతానికి చెందినవారు. మిగిలిన వినియోగదారులు హైదరాబాద్ నగరంలోని వివిధ ప్రాంతాలకు చెందినవారు. ప్రధాన నిందితుడు శుభమ్ కుమార్ మిశ్రాకు, అదే ప్రాంతంలో నివసించే బుసా సాయి నిఖిల్ యాదవ్ అలియాస్ సాయి చిన్ననాటి స్నేహితుడు. వీరిద్దరికీ గంజాయి, ఎండీఎంఏ తీసుకునే అలవాటు ఉంది. ఈ క్రమంలో శుభమ్.. సాయి నిఖిల్ వద్ద నుండి ఎండీఎంఏ డ్రగ్‌ను సేకరించడం ప్రారంభించాడు. కాగా, సాయి నిఖిల్‌ను ఇటీవల చిలకలగూడ పోలీసులు డ్రగ్స్ కేసులో అరెస్ట్ చేశారు.

సాయి నిఖిల్ అరెస్ట్ అయిన తర్వాత కూడా శుభమ్ కుమార్ మిశ్రా ఈ డ్రగ్స్ వ్యాపారాన్ని కొనసాగించాడు. తన స్నేహితులైన సోహమ్ నాయక్, కలంగి రాజేష్‌లతో కలిసి కొనసాగించాడు. శుభమ్ వారిద్దరికీ పెద్ద మొత్తంలో డ్రగ్స్ సరఫరా చేయగా.. వారు దానిని చిన్న చిన్న ప్యాకెట్లుగా మార్చి కస్టమర్లకు విక్రయించేవారు. ఈ డ్రగ్స్‌ను వినియోగదారులకు చేరవేయడానికి శుభమ్ స్వయంగా వెళ్లడమే కాకుండా, రాపిడో సర్వీసులను ఉపయోగించేవాడు. అలాగే తన అన్న ముంతున్ కుమార్ ద్వారా కూడా డ్రగ్స్ డెలివరీ చేయించేవాడు. ఈ కేసులోని వినియోగదారులు.. నిందితులైన పెడ్లర్ల నుండి గ్రాము ఎండీఎంఏను రూ. 2,000 నుంచి రూ. 3,000 వరకు వెచ్చించి కొనుగోలు చేస్తున్నట్లు విచారణలో తేలింది.

## నేపాలీ దంపతుల అరెస్ట్.. 72గంటల్లో జవహర్‌నగర్ చోరీ కేసు ఛేదించిన పోలీసులు

మొదటిపేజీ తరువాయి

**250కి పైగా సీసీటీవీ ఫుటేజీలు విశ్లేషించి.. 72గంటల్లో ఛేదించి..: సీపీ సుమతి**

ఈ చోరీ కేసును 250కి పైగా సీసీటీవీ ఫుటేజీలను విశ్లేషించడంతో లభించిన క్లూస్ ఆధారంగా 72 గంటల్లో ఈ కేసును ఛేదించినట్లు మల్కాజ్‌గిరి సీపీ సుమతి వెల్లడించారు. పక్కా ప్లాన్‌తో ఇంట్లోకి ప్రవేశించి చోరీకి తెగబడిన ఈ ముఠాలో నలుగురిని అరెస్టు చేశామని, మిగతా వారి కోసం గాలిస్తున్నట్లు చెప్పారు. మీనా అలియాస్ మమత పుట్టిన రోజు వేడుకల కోసం మిగతా వారు వచ్చారని యజమానులను నమ్మించి.. వృద్ధ దంపతులను కట్టేసి ఈ ముఠా చోరీకి పాల్పడిందని వివరించారు. ఇకపై ఇంటి యజమానులు ఎవరైనా పనిలో పెట్టుకొనేవారి వివరాలను తాము రూపొందించిన యాప్‌లో నిక్షిప్తం చేయాలని సుమతి సూచించారు.

**ఇదీ జరిగింది..**

జవహర్‌నగర్‌లోని కౌకూర్ గోల్ఫ్ ఎన్‌క్లేవ్‌లో విశ్రాంత ప్రొఫెసర్ మురళీధర్ మోహన్ (68), భార్య డాక్టర్ విజయలక్ష్మీ (58) నివాసం ఉంటున్నారు. నమ్మకంగా పనికి కుదిరిన నేపాలీ దంపతులు పుట్టిన రోజు వేడుకలు చేసుకుంటామని చెప్పారు. యజమాని ఇంట్లో చోరీ చేసేందుకే నేపాలీ వాళ్లను మమత, రమేశ్ రప్పించారు. అర్ధరాత్రి దాటాక ఇంటి యజమానులు మురళీధర్, విజయలక్ష్మీ దంపతులను కట్టేసి చోరీకి పాల్పడ్డారు. దాదాపు 75 తులాల బంగారం, 20 కిలోల వెండి, రూ. 30వేల నగదు, 3 వేల డాలర్లతో నేపాలీ ముఠా పరారైంది.

## మైనర్ బాలిక వాంఙ్మూలం నమోదు

మైనర్ బాలికపై లైంగిక దాడి ఆరోపణలు ఎదుర్కొంటున్న బండి భగీరథ్‌పై పోక్సో కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. బాధితురాలి వాంగ్మూలాన్ని పోలీసులు నమోదు చేశారు. మేడ్చల్ మెజిస్ట్రేట్ ఎదుట బాధితురాలు, ఆమె తల్లి వాంగ్మూలాలను 40 నిమిషాల పాటు రికార్డు చేశారు. ఇప్పటికే బాధితురాలి వాంగ్మూలాలను రెండుసార్లు పోలీసులు నమోదు చేశారు. మరోవైపు, భగీరథ్ దేశం దాటిపోకుండా పోలీసులు లుకౌట్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. అతడి కోసం 5 బృందాలు గాలిస్తున్నాయి. భగీరథ్‌పై పోక్సో కేసు నమోదవ్వడంతో అతడితో టచ్‌లో ఉన్నవారిపై, స్నేహితులు, బంధువుల ఇళ్లపై పోలీసులు నిఘా ఉంచినట్లు సమాచారం. బంజారాహిల్స్‌లోని బండి సంజయ్ ఇంట్లో ఒక బృందం తనిఖీలు చేపట్టింది.

## యుద్ధరంగంలో డ్రోన్ టెక్నాలజీ గేమ్ ఛేంజర్

### రక్షణ రంగంలో భారత్ స్వావలంబన దిశగా పురోగతి

యుద్ధరంగంలో డ్రోన్ టెక్నాలజీ గేమ్ ఛేంజర్ అని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ వ్యాఖ్యానించారు. ఆర్థిక, వ్యవసాయ శాఖల్లో డ్రోన్ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. ఏపీలో రూ.480 కోట్లతో భారత్ డైనమిక్స్ లిమిటెడ్ ప్రారంభిస్తున్నామని చెప్పుకొచ్చారు. శుక్రవారం పుట్టపర్తిలో కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్, సీఎం చంద్రబాబు పర్యటించారు. పుట్టపర్తిలో యుద్ధ విమానాల తయారీ పరిశ్రమకు శంకుస్థాపన చేశారు. రూ.15,803 కోట్లతో ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టారు. పుట్టపర్తి - కోడూరు రోడ్డులోని 130 ఎకరాల విస్తీర్ణంలో డిఫెన్స్ పరిశ్రమను ఏర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్‌సింగ్ మాట్లాడారు. ఆయుధ ఉత్పత్తిలో స్వావలంబన దిశగా భారత్ అధ్యయనం చేస్తోందని తెలిపారు. రక్షణ శాఖలో సంపూర్ణ స్వావలంబన సాధించాలనేది కేంద్ర లక్ష్యమని ఉద్ఘాటించారు. గత పదేళ్లలో ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల మధ్య అంతరం తగ్గించడానికి కృషి చేస్తున్నామని చెప్పుకొచ్చారు. డ్రోన్ హబ్‌గా కర్నూలు ఉంటుందని స్పష్టం చేశారు. ఆ దిశగా ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని రాజ్‌నాథ్‌సింగ్ పేర్కొన్నారు. పబ్లిక్, ప్రైవేటు రంగాలు చేయిచేయి కలిపి నడుస్తున్నాయని తెలిపారు. గత పదేళ్లలో ప్రభుత్వ, ప్రైవేటు రంగాల మధ్య అంతరాన్ని తగ్గించామన్నారు. 'యుద్ధ రంగంలో డ్రోన్ టెక్నాలజీ ఒక గేమ్ ఛేంజర్‌గా నిలిచింది. 8 డ్రోన్ కంపెనీలు కలిసి కర్నూలులో డ్రోన్ సిటీ ప్రారంభానికి సిద్ధమయ్యాయి. ఇక నుంచి కర్నూలును డ్రోన్ హబ్‌గా పిలుస్తారు. ఆర్థిక వ్యవస్థ, వ్యవసాయరంగంలో కూడా డ్రోన్ పాత్ర కీలకంగా మారింది. హెచ్ఎఫ్‌సీఎల్ రూ.1294 కోట్ల పెట్టుబడితో రాబోతోంది. ఆయుధాల తయారీ రంగంలో స్వావలంబన దిశగా కొత్త అధ్యాయం ప్రారంభం కాబోతోంది. యుద్ధసమయంలో సొంత భద్రత కోసం ఇతర దేశాలపై ఆధారపడాల్సి వచ్చేది. కొన్నేళ్ల క్రితం రక్షణరంగంలో ప్రపంచంలోనే అతిపెద్ద దిగుమతిదారుగా ఉండేవాళ్లం. ఇప్పుడు పరిస్థితులు మారాయి.. గత పదేళ్లుగా చేసిన కఠోర శ్రమకు ఫలితాలు వస్తున్నాయి. 2004లో కేవలం భారత్ రూ.46వేల కోట్ల విలువైన ఆయుధ పరికరాల తయారీ ఉండేది. ప్రస్తుతం రికార్డు స్థాయిలో రూ.1.75లక్షల కోట్లకు చేరిందని గర్వంగా చెబుతున్నాం' అని అన్నారు. కార్యక్రమంలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రులు లోకేశ్, అనగాని సత్యప్రసాద్, టీజీ భరత్, సత్యకుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## రక్షణ రంగంలో భారత్ బలోపేతం ఏపీ ప్రధాన కేంద్రంగా మారుతోంది

**- ఎక్స్ వేదికగా చంద్రబాబు వెల్లడి**

రాయలసీమ లక్ష్యాలను చేరడమే కాదని.. లక్ష్యాలను ఛేదిస్తోందంటూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. రక్షణ రంగంలో భారత్ బలోపేతానికి ఏపీ ప్రధాన కేంద్రంగా మారుతోందని పేర్కొన్నారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం పోస్టు పెట్టారు. డీఆర్‌డీఓ ఆధ్వర్యంలో ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ చేపడుతున్న ప్రోగ్రామ్ ఫెసిలిటీ కేంద్రం రాయలసీమ అభివృద్ధిలో మరో కీలక మైలురాయి అని అభివర్ణించారు. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌తో కలిసి ఈరోజు ఏఎంసీఏ ప్రాజెక్టు శంకుస్థాపనకు హాజరయ్యానని సీఎం చంద్రబాబు వెల్లడించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో స్వదేశీ రక్షణ సాంకేతికతల్లో భారత్ వేగంగా ముందుకు వెళ్తోందని ఉద్ఘాటించారు. స్టెల్త్ సిస్టమ్స్, అడ్వాన్స్‌డ్ అవియానిక్స్, సమగ్ర యుద్ధ విమాన సాంకేతికతలో ఏఎంసీఏ ప్రోగ్రామ్ కీలకమని వ్యాఖ్యానించారు. ఈరోజు రాయలసీమలో కీలక రక్షణ ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేశామని తెలిపారు. రక్షణ, ఏరోస్పేస్ రంగాల్లో 9 అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నామని వెల్లడించారు. వ్యూహాత్మక తయారీ, ఆవిష్కరణల కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ ఎదుగుతోందని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.

## ఫైటర్‌జెట్ల తయారీ కేంద్రం ఏర్పాటు ప్రధాని మోడీకి పవన్ కళ్యాణ్ కృతజ్ఞతలు

శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తిలో ఏఎంసీఏ ప్రాజెక్టుకు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేశారు. పుట్టపర్తిలో రూ.15,803 కోట్ల పెట్టుబడితో ఫైటర్‌జెట్ల తయారీ కేంద్రం ఏర్పాటు కానుంది.ఈ ప్రాజెక్టు ద్వారా 7,500 మంది ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఏఎంసీఏ ప్రాజెక్టుపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందించారు. ఆత్మనిర్భర్ భారత్ నిర్మాణానికి, పరివర్తనాత్మక జాతీయ కార్యక్రమాల ద్వారా రాష్ట్రాలకు సాధికారత కల్పించడానికి అచంచలమైన నిబద్ధత కనబరుస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి పవన్ కృతజ్ఞతలు తెలియజేశారు. 'రక్షణ, ఏరోస్పేస్, డీప్ టెక్నాలజీ రంగాలలో ఆంధ్రప్రదేశ్ ఒక శక్తి కేంద్రంగా మారే ప్రయాణంలో ఇది ఒక కీలకమైన మైలురాయి. రూ.15,800 కోట్ల పెట్టుబడితో 650 ఎకరాలలో ఎయిర్‌క్రాఫ్ట్ ఇంటిగ్రేషన్ / ఫ్లైట్ టెస్ట్ సెంటర్‌తో పాటు ప్రధాన రక్షణ, డ్రోన్ ఎకోసిస్టమ్ ప్రాజెక్టులను స్థాపించడం అనేది, నవకల్పన ఆధారిత వృద్ధి, వ్యూహాత్మక స్వావలంబన దిశగా

ఒక చరిత్రాత్మక ముందడుగు. సాంకేతిక పురోగతిని వేగవంతం చేయడంతో పాటు, 7,500కు పైగా ఉపాధి అవకాశాలను సృష్టిస్తుందని అంచనా. ఆత్మనిర్భర్ భారత్ నిర్మాణానికి, పరివర్తనాత్మక జాతీయ కార్యక్రమాల ద్వారా రాష్ట్రాలకు సాధికారత కల్పించడానికి అచంచలమైన నిబద్ధత కనబరుస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. భారతదేశ వ్యూహాత్మక రక్షణ వ్యవస్థలో ఆంధ్రప్రదేశ్ పాత్రను బలోపేతం చేయడానికి నిరంతరం మద్దతు ఇస్తున్న కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌కు నా హృదయపూర్వక ధన్యవాదాలు. ఏపీ సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్... పారిశ్రామిక వృద్ధి, ఆవిష్కరణలు, భవిష్యత్తు - సిద్ధ పెట్టుబడుల కోసం తన దార్శనికతను బలోపేతం చేస్తూనే ఉంది' అంటూ ఎక్స్‌లో పవన్ కల్యాణ్ పోస్ట్ చేశారు.

## వెండి దిగుమతులపై ఆంక్షలు ఆదేశాలు జారీ చేసిన కేంద్రం

పశ్చిమాసియాలో సంక్షోభం వేళ ఇటీవల బంగారం, వెండి దిగుమతులపై సుంకాన్ని పెంచిన కేంద్ర ప్రభుత్వం, తాజాగా మరిన్ని చర్యలు తీసుకుంది. వెండి దిగుమతులపై ఆంక్షలు విధించింది. స్వేచ్ఛా విధానం నుంచి పరిమిత విధానానికి సవరించింది. ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని విదేశీ వాణిజ్య విభాగ డైరెక్టరేట్ జనరల్ ఓ నోటిఫికేషన్‌లో తెలిపింది. ఆంక్షల విభాగంలో ఉండే వస్తువులను దిగుమతి చేసుకోవాలంటే తప్పనిసరిగా ప్రభుత్వ లైసెన్స్ పొందాల్సి ఉంటుంది. విదేశీ మారకపు ద్రవ్యాన్ని జాగ్రత్తగా వాడుకునేందుకు వీలుగా బంగారం కొనడాన్ని ఏడాదిపాటు ఆపేయాలని ప్రధాని మోదీ ఇటీవల పిలుపునిచ్చారు. ఈ క్రమంలోనే బంగారం, వెండి దిగుమతులను నియంత్రిం చేందుకు చర్యలు చేపట్టిన ప్రభుత్వం.. ఈ రెండు లోహాల దిగుమతులపై సుంకాన్ని 6 నుంచి 15 శాతానికి పెంచిన విషయం తెలిసిందే. తాజాగా వెండి దిగుమతిపై ఆంక్షలు విధించడం గమనార్హం.

## 20న రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ షాపులు బంద్ ఆన్‌లైన్ మెడికల్ దందాకు వ్యతిరేకంగా నిర్ణయం

మే 20న రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ షాపులు బంద్ కానున్నాయి. కేంద్ర ప్రభుత్వం నిర్ణయానికి వ్యతిరేకంగా బందుకు డ్రగ్స్ కంట్రోల్ ఆఫీసర్స్ ఇండియా వెల్ఫేర్ అసోసియేషన్ పిలుపునిచ్చింది.. కోవిడ్ సమయంలో వచ్చిన ఆదేశాలను అడ్డంగా పెట్టుకుని అక్రమ దందా జరుగుతుందని ఆరోపించింది. ఆన్‌లైన్ బిజినెస్ లో నకిలీ మందులతో పాటు ప్రమాదకరమైన మందులు సరఫరా అవుతున్నాయని అసోసియేషన్ పేర్కొన్నది.. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ఆన్‌లైన్ సేవలకు ఫుల్ స్టాప్ పెట్టాలని అసోసియేషన్ డిమాండ్ చేస్తోంది. దీనివల్ల సామాన్య ప్రజలు మందులు కొనుగోలు చేయడంలో ఇబ్బందులు ఎదుర్కోవచ్చు. ఆన్‌లైన్‌లో మందులు విక్రయించే ఈ-ఫార్మసీ కంపెనీలకు వ్యతిరేకంగా ఈ సమ్మె జరుగుతోంది. సరైన పరీక్షలు చేయకుండానే ఆన్‌లైన్ ఎ÷-లాట్‌ఫామ్‌లలో మందులు అమ్ముతున్నారని, ఇది రోగుల భద్రతకు పెద్ద ముప్పుగా పరిణమించవచ్చని ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ చెబుతోంది. అనేక ఈ-ఫార్మసీ వెబ్‌సైట్లు సరైన వైద్య ధృవీకరణ లేకుండా మందులను పంపిణీ చేస్తున్నాయని ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ ఆరోపిస్తున్నాయి. పాత ప్రిస్క్రిప్షన్‌లను తరచుగా తిరిగి వాడుతున్నారు, ఇప్పుడు, ఏఐ సాంకేతికతతో, మందులను కొనుగోలు చేయడానికి నకిలీ ప్రిస్క్రిప్షన్‌లను సృష్టించవచ్చు. ఇది యాంటీబయాటిక్‌ల దుర్వినియోగం, వ్యసనపరులైన మందుల దుర్వినియోగంలో వేగవంతమైన పెరుగుదలకు దారితీయవచ్చు, ఇది భవిష్యత్తులో తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు కారణం కావచ్చు. అంతేకాకుండా, ఆన్‌లైన్ ఎ÷-లాట్‌ఫారమ్‌లలో మందులను భారీ తగ్గింపులకు అమ్మడం చిన్న దుకాణదారుల వ్యాపారాలను తీవ్రంగా దెబ్బతీస్తోంది. స్థానిక వైద్య దుకాణాలపై ప్రజలు ఆధారపడే గ్రామాలు, చిన్న పట్టణాలలో ఈ సమస్య మరింత తీవ్రమయ్యే అవకాశం ఉంది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే, అనేక చిన్న మందుల దుకాణాలు మూతపడవచ్చుని, దీనివల్ల మందుల లభ్యతపై ప్రభావం పడుతుందని ఏఐఓసీడీ పేర్కొంది.

## ఉప్పల్ వరంగల్ రూటులో ట్రాఫిక్ ఆంక్షలు

**- వరంగల్ బస్ స్టాప్ నల్లచెరువుకు తరలింపు**

ఉప్పల్‌లో ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగు తున్నాయి. ఈ నేపథ్యంలో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఉప్పల్ సర్కిల్‌లోని వరంగల్ బస్టాప్, యాదగిరిగుట్ట బస్టాప్‌లను నల్లచెరువు కట్ట సమీపానికి మార్చారు. ఉప్పల్ వద్ద వరంగల్ వైపు వెళ్లే రహదారిని ఆదివారం నుంచి తాత్కాలికంగా మూసివేయనున్నారు. హైదరాబాద్ నుంచి వరంగల్ వైపు వెళ్లే వాహనాలను జీఎస్ఐ వద్ద దారి మళ్లించనున్నారు. జీఎస్ఐ జంక్షన్ వద్ద బీరప్పగడ్డ మీదుగా ఎన్‌హెచ్-163 మీదకు డైవర్ట్ చేయనున్నారు. అలాగే, వరంగల్ నుంచి హైదరాబాద్ వచ్చే వాహనాలను మేఫీల్ హోటల్ వద్ద దారి మళ్లించనున్నారు. ఉప్పల్ భగాయత్ మీదుగా నాగోల్ సర్వీస్ రోడ్డులో వెళ్లి ఫ్లైఓ్ల÷వర్ వద్ద యూటర్న్ ఏర్పాటు చేశారు. వరంగల్ నుంచి వచ్చే పెద్ద వాహనాలు ఓఆర్ఆర్ మీదుగా హయత్‌నగర్‌కు మళ్లిస్తారు. వరంగల్‌కు వెళ్లే భారీ వాహనాలను హయత్‌నగర్, ఓఆర్ఆర్ మీదుగా ఘట్‌కేసర్‌కు మళ్లించనున్నారు.

# దేశ వ్యాప్తంగా ఈ నెల 20 న ఒక రోజు మెడికల్ షాపుల బంద్

**మన మహతి న్యూస్ ప్రతినిధి పాల్వంచ: ఆన్లైన్ మందుల విక్రయాలను ఆపాలి,**

కార్పొరేట్ సంస్థలకు భారీ డిస్కౌంట్లను రద్దు చేయాలి,నకిలీ ప్రమాదకరమైన మందులను అరికట్టాలని కోరుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు వి.తిరుపతిరెడ్డి,కార్యదర్శి కంభంపాటి రవి, కోశాధికారి ఆరుట్ల లక్ష్మణాచార్యులు ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని మెడికల్ షాపులు మే 20న ఒకరోజు బందు పాటించడం జరుగుతుందని తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు తిరుపతిరెడ్డి కంభంపాటి రవిలు మాట్లాడుతూ ఆన్లైన్ ఫార్మసీ వలన మందుల అమ్మకాలపై నియంత్రణ ఉండదని తెలిపారు. నకిలీ,మత్తు కలిగించే మందులు ప్రిస్క్రిప్షన్ లేకుండా విచ్చలవిడిగా దొరికే అవకాశం ఉంటుందని,యువతకు ఇలా తేలికగా కలిగించే మందులు దొరకటం వల్ల వారి భవిష్యత్తుకు ప్రమాదకరంగా ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు.ఆన్లైన్ పై నియంత్రణ లేకపోవడం విచారకరమన్నారు.ఆన్ లైన్ ఫార్మసీల ద్వారా మందుల విక్రయాలను ఆపాలి,కార్పొరేట్



సంస్థలకు ఇస్తున్న విపరీత డిస్కౌంట్ విధానాల వల్ల దేశ వ్యాప్తంగా 13 లక్షల మందుల షాపుల మునగడకు ప్రమాదం ఉందన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 45 వేల మందుల షాపుల భవిష్యత్తుకు ప్రమాదం జరుగుతుందన్నారు. వీటికి వ్యతిరేకంగా ఆల్ ఇండియా మందుల దుకాణాల బందుకు మద్దతుగా తెలంగాణ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ పిలుపు మేరకు జిల్లాలో మే 20న మెడికల్ షాప్ ల ఒకరోజు బందు చేపట్టనున్నట్లు తెలిపారు.అక్రమ ఈ-ఫార్మసీల వల్ల ప్రజారోగ్యానికి ముప్పు ఉంటుందన్నారు.భౌతిక ధృవీకరణ లేకుండా మందుల విక్రయం జరగడం వల్ల ఒకే ప్రిస్క్రిప్షన్ ను పలుమార్లు ఉపయోగించే అవకాశం పెరుగుతోందని వివరించారు.పెద్ద కార్పొరేట్ సంస్థలకు భారీ డిస్కౌంట్ల ద్వారా మార్కెట్ సమతుల్యతను దెబ్బతీస్తున్నాయని, అవసరమైన ఔషధాలపై ప్రభుత్వమే లాభసాటి మార్జిన్లు నిర్ణయించినప్పటికీ,భారీ తగ్గింపులు ఇస్తుంటే చిన్న కెమిస్టులకు అన్యాయం జరుగుతోందన్నారు.దీంతో గ్రామీణ మరియు పట్టణ, ప్రాంతాల్లో ఉన్న చిన్న మెడికల్ షాపుల మనుగడ ప్రమాదంలో పడుతుందని, చివరికి ప్రజలకు అందుబాటులో ఉండే ఔషధ సరఫరా వ్యవస్థనే దెబ్బతీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.కోవిడ్-19 సమయంలో 2020 మార్చి 26న జారీ చేసిన తాత్కాలిక నోటిఫికేషన్ ను ఇప్పటికీ కొనసాగించడం సమంజసం కాదన్నారు. ఈ నిబంధన వల్ల డ్రగ్ రూల్ లోని కఠిన నిబంధనలు బలహీనపడుతున్నాయని, డిజిటల్ ఫ్లాట్ ఫార్మ్స్ ఈ అవకాశాన్ని వినియోగించుకుని నియంత్రణ నిబంధనలను ఉల్లంఘిస్తున్నాయని ఆరోపించారు.తక్షణమే ఆన్ లైన్ ఫార్మసీలు, కార్పొరేట్ సంస్థలకు ఇస్తున్న విపరీతమైన డిస్కౌంట్ విధానాలను ఆపాలని కోవిడ్ కాలంలో జారీ చేసిన తాత్కాలిక నోటిఫికేషన్ ను వెంటనే ఉపసంహరించాలని, కార్పొరేట్ సంస్థల అనైతిక డిస్కౌంట్లను అరికట్టేందుకు లెవెల్ ప్లేయింగ్ ఫీల్డ్ విధానాన్ని అమలుచేయాలని డిమాండ్ చేశారు. మెడికల్ షాప్ ల ఒకరోజు బందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

# పోలీస్ అధికారి బంటు రాములు జీవిత చరిత్ర

- పుస్తక ఆవిష్కరణ
- ఆవిష్కరణ సందర్భంగా సన్మానించిన తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్

**శేర్లింగంపల్లి మన మహతి న్యూస్ మే 16**

శేరిలింగంపల్లి: ప్రముఖ పోలీసు ఉన్నత అధికారి గ్రామీణ ప్రాంతం నుండి పేదరికాన్ని ఛేదించి ఉన్నత స్థానానికి పోలీస్ డిపార్ట్మెంట్ లో ఎదిగిన బంటు రాములు కి ఘనంగా సన్మానం చేసిన తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్. మారుమూల గ్రామీణ పల్లె కదుమూరులో పుట్టి పేదరికంలో మగ్గుతూ కూడా కష్టపడి చదివి పోలీసంత కానిస్టేబుల్ గా డిపార్ట్మెంట్లో చేరి అంచెలంచెలుగా ప్రమోషన్ల ద్వారా డిఎస్పి ఉన్నత



అధికారిగా ప్రమోషన్ పొంది 38 సంవత్సరాలు ఎలాంటి మచ్చ లేకుండా సర్వీస్ చేసిన బంటు రాములు కి తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బృందం బంటు రాములు స్వగృహం సందర్శించి ఆయనను కలిసి ఘనంగా శాలువాతో సత్కరించి కొనియాడి, శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. పేదరికంలో చిన్న పల్లె జీవితం కదుమూరు నుండి కష్టపడి చదివి ఎదగడం గొప్ప విశేషం తన పిల్లలను గొప్పగా చదివించి ప్రయోజకులుగా చేసి అమెరికా బ్రిటన్ ఆస్ట్రేలియా సౌదీ అరేబియా లాంటి దేశాలకు కూడా అత్యున్నత పరిజ్ఞాన చదువులు నేర్పించి ప్రయోజకుల చేయడం కొనియాడదగిన విశేషం. తన యొక్క జీవిత విశేషాలను మిత్రుడు జగదీష్ బిక్షమయ్య వాళ్ళ సహకారం ద్వారా జీవిత గాథ....ఆత్మ రాయించడం పేద విద్యార్థులకు, పేదలైన బాల బాలికలకు మంచి మార్గదర్శనంగా పనికొస్తుందని పేర్కొనడం జరిగింది.

ఈ కార్యక్రమంలో బేరి రామచంద్ర యాదవ్ తో పాటు ఆర్కే సాయన్న ముదిరాజ్, బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు యువ నాయకుడు చంద్రశేఖర్ యాదవ్ తదితరులు పాల్గొని పుస్తకావిష్కరణతో పాటు సన్మానం కూడా చేయడం జరిగింది.

# తిరువూరు నియోజవర్గంలో అధికారుల నిర్లక్ష్య వైఖరి తో పలు ప్రజా సమస్యలపై త్వరలో నిరాహార దీక్ష

- ప్రతిపక్ష - ప్రజాపక్ష - సామాజికవేత్త - మెహర్ బాబా హెచ్చరిక!
- శాసనసభ్యులకు వ్యతిరేకంగా నరహరదీక్ష చేస్తామంటున్న!
- నాయకులారా మీకు చేతనైతే ప్రజల పక్షాన ప్రజలకు జరుగుతున్న!
- అక్రమాలపై త్వరలోనే నిరాహార దీక్ష చేపడుతున్నాను!
- మీకు చేతనైతే ప్రజల పక్షాన పోరాడుతున్న నాకు సహకరించండి!
- తిరువూరు తంగెళ్ల బీడు లో ప్రజా స్థలములో గుడిఅక్రమ కట్టడంపై!
- ఆ కట్టడానికి సహకరిస్తున్న అధికారులపై!
- తిరువూరు పశువుల సంత వేలంపాట పబ్లిక్ గా జరపాలని!
- గంపలగూడెం మండలం కనుమూరు రెవెన్యూలో!
- దళితుల భూములను కబ్జాదారులకు!
- కట్టి పెట్టాలని చూస్తున్న రెవెన్యూ అధికారుల దొంద వైఖరి!



- రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వారి దృష్టికి తీసుకు వెళ్ళుటకు!
- ప్రతిపక్ష-ప్రజాపక్ష-సామాజికవేత్త-మెహర్ బాబా త్వరలోనే నిరాహార దీక్ష!
- తంగేళ్ల బీడు ప్రజలారా కళ్ళు తెరవండి!
- మన దళితుల కు,దళిత సామాజిక వర్గాల పిల్లలకు చెందవలసిన ఆ భూమిలో!
- కూటమి పేరుతో కొందరు తెలుగుదేశం పార్టీ నాయకులు కబ్జా చేసి!
- నిర్మిస్తున్న ఆ నిర్మాణంపై తిరుగుబాటు చేయండి!
- అసలు ఆ భూమి ఎవరికి చెందిందో తెలుసుకోండి!

**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్,మే.17**

తిరువూరు నియోజకవర్గం లో మండలాల్లో ముఖ్యంగా తిరువూరు నగర పంచాయతీలో ప్రజా సమస్యలపై స్పందించి ప్రజా ప్రభుత్వ స్థలాలను కబ్జా చేయకుండా కాపాడి

ఆ భూములను తిరిగి ఎవరికి చెందాలో చందవలసిన వారికి అప్పగించవలసినటువంటి

ఈ ప్రజా ప్రభుత్వ అధికారులు కొందరు నాయకులకు తొత్తులుగా పనిచేస్తూ మండలాల్లో రెవెన్యూ అధికారులు నగర పంచాయతీలో నగర పంచాయతీ అధికారులు అక్రమ ఆక్రమణదారులకు సహకరిస్తూ పేదల భూములను కబ్జాదారులకు కట్టిపెట్టాలని చేస్తున్న వైఫల్యాలను ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లిన గాని ఈ సమస్యలను పరిష్కరించకుండా రెవెన్యూ డివిజన్లో ఉన్న అధికారులు తప్పుడు సమాచారాల తో ప్రభుత్వాన్ని ప్రభుత్వ అధికారులు కూడా మోసం చేస్తూ ముసుగు వేస్తూ పేద ప్రజల భూములను కొంతమంది నాయకులకు కబ్జాదారులకు కట్టబెట్టాలని చూస్తున్న నేపథ్యంలో గత కొన్ని రోజులుగా ఒక జర్నలిస్టుగా ఒక సామాజిక వేత్తగా పత్రిక ద్వారా రాస్తున్నటువంటి ఈ కూటమి ప్రభుత్వం స్పందించకపోవడంతో త్వరలోనే ఈ కబ్జాదారులకు

ఈ అక్రమ నిర్మాణా దారులకు సహకరిస్తున్న అధికారుల కుట్టినత్వాన్ని ప్రభుత్వానికి తెలియజేసి తిరువూరు నియోజవర్గం మండలాల్లో ప్రభుత్వ అధికారులు చేస్తున్న అరాచకాలను అక్రమాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వీరి అక్రమాలను ఎండగట్టాలని ఉద్దేశంతోనే త్వరలోనే తిరువూరు నడిగడ్డపై గతంలో సామాజిక వేతగా ఎన్నో ధర్నాలు నిర్వహించిన ఒక సామాజిక వేతగా ధర్నా చేపట్టి ప్రభుత్వానికి ప్రజా సమస్యలను తీసుకువెళ్తానని ప్రతిపక్ష,ప్రజాపక్ష,సామాజికవేత్త మెహర్ బాబా తెలిపారు.

## విద్యారంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది.

- టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి.

**సంగారెడ్డి, మే 16,మన మహతి న్యూస్ :**

కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా సంగారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల లో జరిగిన విద్యా



వారోత్సవాలకు నిర్మలా జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

కళాశాల లో ఆన్లైన్ తరగతుల కోసం నూతనంగా ఏర్పాటు చేసిన మానిటర్ లను ఆమె లాంఛనంగా ప్రారంభించారు. విద్యార్థులతో కలిసి ముచ్చటించారు. ఈ




సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాల విద్యార్థినులు అన్ని రంగాల్లో ముందుండాలని అన్నారు. భవిష్యత్తు పై స్పష్టమైన దృష్టి తో ఇప్పటినుండే కష్టపడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కూన సంతోష్, ప్రిన్సిపాల్ సునీత, లెక్చరర్ శ్రీనివాస్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు

## ఈ ఫార్మసీ విధానాన్ని రద్దు చేయాలి




**మన మహతి న్యూస్ ప్రతినిధి పాల్వంచ:**

భద్రాచలం లో ఒక్కరోజు మెడికల్ షాపుల బంద్ కు సంబంధించిన కరపత్రాల ఆవిష్కరణ.రోగులకు అవసరమైన ఔషధాలను విక్రయించే విధానంలో ఈ ఫార్మసీ విధానాన్ని రద్దు చేయాలని భద్రాచలం కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు పరిమి సోమశేఖర్ డిమాండ్ చేశారు శనివారం స్థానిక జీయర్ మఠం లో దేశవ్యాప్త బంద్ కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం ఫార్మా రంగాన్ని ప్రభావితం చేస్తున్న పలు సమస్యలపై ఇప్పటికే విజ్ఞప్తులు చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఈ ఫార్మసీ విక్రయాల ద్వారా ప్రజా ఆరోగ్యానికి ముప్పు ఉందన్నారు. ఆధునిక సాంకేతికతను అడ్డుపెట్టుకొని నకిలీ ప్రిస్క్రిప్షన్ ద్వారా ప్రజల ఆరోగ్యానికి తీవ్ర ముప్పు ఉందని హెచ్చరించారు. వాటిపై చర్యలు తీసుకోవాలని కోరినా స్పందించడం లేదని ఆరోపించారు.?కోవిడ్ కాలంలో జారీ చేసిన తాత్కాలిక నోటిఫికేషన్ను ఉపసంహరించుకోవడమే కాకుండా, దేశంలో ఈ ఫార్మసీ విధానాన్ని పూర్తి గా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ల అనైతిక డిస్కౌంట్లను అరికట్టేందుకు నూతన విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యదర్శి నాగేశ్వరావు మాట్లాడుతూ మందుల దుకాణాల యజమానుల సమస్యలపై ఈ నెల 20వ తేదీన దేశవ్యాప్తంగా బంద్లో భాగంగా భద్రాచలం లో కూడా దుకాణాలను బంద్ చేసి,విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మెడికల్ షాపుల యజమానులు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ధర్మని పార్ధిగాదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన ముఖ్య నాయకులు





**హనుమకొండ జిల్లా మే 16 న్యూస్**

మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ వదిన దర్మిని అకల మరణం పొందినందున ప్రార్థిక దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఎల్ హెచ్ పి ఎస్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్భానోత్ సునీల్ నాయక్ యొక్క చిన్నమ్మ అకాల మరణానికి అటెండ్ అయి నివాళులు అర్పించి వారి కుటుంబీలకు మనోధైర్యాన్ని ఇచ్చిన సునీల్ నాయక్ మనోజ్ లాల్, కూతురు రాధా, మరియు కొడుకులు ప్రవీణ్ మరియు సంతోష్ మొదలైన వారు అంత్యక్రియలకు పాల్గొన్న బంధుమిత్రులు గ్రామ ప్రజలు

## హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ మేడ్ ది సుబ్బయ్య ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో - ఉత్తమ సేవ అవార్డు గ్రహీతగా

- జై భీమ్ సేవాదళం(భారత్)రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు భ్రమరాంబ!




**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్,మే.17**

తిరువూరు పట్టణంలో సూర్య రెస్టారెంట్ ఫంక్షన్ హాల్ నందు హ్యూమన్ రైట్స్ మరియు మేడిది సుబ్బయ్య ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన శాంతియుతంగా కలిసి జీవించే అంతర్జాతీయ దినోత్సవం వేడుకలు నిర్వహించారు.ఈ వేడుకలను ముఖ్యఅతిథిగా విచ్చేసిన తిరువూరు శాసనసభ్యులు కూలికపూడి శ్రీనివాసరావు. ఈ సందర్భంగా జై భీమ్ సేవాదళం భారత్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కే.భ్రమరాంబ చేస్తున్న సామాజిక సమాజసేవ కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకొని హ్యూమన్ రైట్స్ మరియు ట్రస్ట్ వారు ఏర్పాటు చేసిన సీల్ అవార్డును ఉత్తమ సేవ అవార్డు గ్రహీతగా అవార్డును అందించిన శాసనసభ్యులు కొలిక పూడి శ్రీనివాసరావు మరియు చీమలపాడు దర్గా బాబా,హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ కోట రాధ మరియు మేడిది సుబ్బయ్య ట్రస్ట్ ప్రతినిధులు.

## మైనర్ బాలిక హక్కులను కాపాడుతూ హైకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నాం

- బీఆర్ ఎస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్

మైనర్ బాలిక హక్కులను కాపాడుతూ హైకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నాంఅని చెప్పారు నిందితుడు బలమైన వ్యక్తి అయినప్పటికి చట్టం ముందు అందరూ సమానులే అని హైకోర్టు నిరూపించింద ని బండి సంజయ్ మాతృమూర్తి అనారోగ్యం నుంచి కోలుకోవాలని ప్రార్థిస్తున్నామ ని ఈ కేసు గురించి రాబోయే రోజుల్లో తేలుతుంద ని నా గురించి,మా పిల్లల గురించి బీజేపీ,ఏబీవీపీ వాళ్ళు ఎంక్వైరీ చేస్తున్నారని నా దృష్టికి వచ్చింద ని అన్నారు మాది తెరిచిన పుస్తకం,మా ఇంటికి ఎప్పుడైనా వచ్చి చూడండిమైనర్ బాలిక కేసు విషయంలో మొదటి నుంచి సీఎం రేవంత్ రెడ్డి అలసత్వం వహిస్తున్నార ని రేవంత్ రెడ్డి ఘోరమైన అబద్దాలు చెప్పారుబండి

# మే 26న ఇందిరా పార్క్ వద్ద మహా ధర్నా -

●విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్

మన మహతి న్యూస్ కొత్తగూడెం

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో గిరిజనులకు ఇచ్చిన హామీల అమలులో పూర్తిగా విఫలమైందని, ఏజెన్సీ ప్రాంతాల్లో వంద శాతం ప్రభుత్వ ఉద్యోగాలను స్థానిక గిరిజనులతోనే భర్తీ చేయాలని ప్రధాన డిమాండ్లతో ఈనెల 26న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించనున్న "చలో హైదరాబాద్" మహా ధర్నాను విజయవంతం చేయాలని న్యాయవాది, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్ పిలుపునిచ్చారు.

ఈరోజు స్థానిక బస్టాండ్ ప్రాంతంలో నిర్వహించిన లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2023 ఆగస్టులో




చేవెళ్లలో జరిగిన ప్రజాగర్జన సభలో కాంగ్రెస్ పార్టీ ఎస్టీల సంక్షేమం కోసం 12 ప్రధాన అంశాలతో కూడిన "ఎస్సీ, ఎస్టీ ప్రకటన"ను విడుదల చేసిందని గుర్తుచేశారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సమక్షంలో ఈ హామీలు ప్రకటించినప్పటికీ అమలు విషయంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.

ప్రకటనలో భాగంగా ప్రతి ఎస్టీ కుటుంబానికి రూ. 12 లక్షల ఆర్థిక సహాయం, భూమిలేని గిరిజనులకు మూడు ఎకరాల భూమి పంపిణీ, అప్పగించిన భూములు మరియు పోడు భూములపై పూర్తి యాజమాన్య హక్కులు, ఇళ్లు లేని గిరిజనులకు రూ. 6 లక్షల గృహ సహాయం వంటి హామీలు ఇప్పటికీ అమలు కాలేదన్నారు.

అదేవిధంగా ప్రభుత్వ ప్రయోజనాలు పొందే ప్రైవేట్ సంస్థల్లో ఎస్టీలకు రిజర్వేషన్లు, ప్రభుత్వ పనుల ఒప్పందాల్లో 12 శాతం రిజర్వేషన్, పదో తరగతి నుండి ఉన్నత విద్య వరకు చదివే ఎస్టీ విద్యార్థులకు ఆర్థిక సహాయం, ప్రతి మండలానికి ఒక గురుకుల పాఠశాల, గిరిజనుల కోసం మూడు ప్రత్యేక సంస్థలు, కొత్త సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థల ఏర్పాటు వంటి హామీలు కూడా నెరవేర్చలేదని ఆరోపించారు. లంబాడీల ఓట్లతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మంత్రివర్గంలో లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వకపోవడం తీవ్ర అన్యాయమని పేర్కొన్నారు. గిరిజన హక్కుల సాధన కోసం ఈనెల 26న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరిగే మహా ధర్నాకు వేలాదిగా తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు మోహన్ నాయక్, ప్రసాద్ నాయక్, మంగీలా నాయక్, బాలాజీ నాయక్, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా ఎన్నికైన టీవైజేఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహబూబ్‌కు ఘన సన్మానం.



సంగారెడ్డి, మే 16,మన మహతి న్యూస్ :

తెలంగాణ యూత్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీవైజేఎఫ్) వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నూతనంగా ఎన్నికైన షేక్ మహబూబ్‌కు కాంగ్రెస్ మైనార్టీ సీనియర్ నాయకులు మొహమ్మద్ ఆబిద్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం నిర్వహించారు.

ఈ సందర్భంగా షేక్ మహబూబ్‌కు గజమాల వేసి, శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మొహమ్మద్ ఆబిద్ మాట్లాడుతూ, టీవైజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ తనుగుల జితేందర్ రావుకు మైనార్టీ వర్గాల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. షేక్ మహబూబ్‌కు సంస్థలో కీలక బాధ్యతలు అప్పగించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు మమ్మద్ బాబా, షేక్ అజరుద్దీన్, మమ్మద్ నజీర్, చోటు ఖాన్, ఉమర్, సోహెల్, లతీఫ్, మహమ్మద్ ఆసిఫ్, మహమ్మద్ చోటు బషీర్ తదితరులు పాల్గొని షేక్ మహబూబ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

మన మహతి న్యూస్, భద్రాద్రి

ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ఆరోగ్య పత్రం అమలు, వేతన సవరణ ప్రకటనతో పాటు పలు పెండింగ్ సమస్యలను జూన్ 2 నాటికి పరిష్కరించాలని గిరిజన ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది.

ఈ మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూకర రాంబాబు, కార్యనిర్వాహక అధ్యక్షుడు యంపీ నాయక్ మాలోత్ ప్రతాప్ సింగ్ సంయుక్త ప్రకటన విడుదల చేశారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ఆరోగ్య పత్రం సౌకర్యాన్ని పూర్తి స్థాయిలో అమలు చేసి, ఉచిత వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.

అలాగే పెండింగ్‌లో ఉన్న వేతన సవరణ అంశంపై ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకుని అమలు చేయాలని కోరారు. పెరుగుతున్న ధరల నేపథ్యంలో ఉద్యోగులకు



న్యాయమైన వేతనాలు అవసరమని పేర్కొన్నారు.

గిరిజన అభివృద్ధి సంస్థ పరిధిలో పనిచేస్తున్న భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయులను పదోన్నతి కల్పించాలని, ఒప్పంద ప్రాతిపదికన పనిచేస్తున్న వసతి గృహ ఉపాధ్యాయులకు కనీస వేతన శ్రేణి వర్తింపజేసి ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

అదేవిధంగా గ్రామీణ ఆరోగ్య కార్యకర్తలు, దినసరి కూలీలకు ప్రతి నెలా సమయానికి జీతాలు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థుల భద్రత కోసం ప్రహారీ గోడల ఎత్తు పెంచి, సౌర విద్యుత్ తీగలు ఏర్పాటు చేయాలని సూచించారు.

పాఠశాల గేట్ల వద్ద ప్రత్యేక కాపలాదారుల గదులు నిర్మించి, శాశ్వత కాపలాదారుల నియామకం చేపట్టాలని కోరారు. దూర ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల కోసం వసతి గృహాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వ, ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న సిబ్బందికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించి, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని సంఘ నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని అన్ని శాఖల ఉద్యోగులు, ఉపాధ్యాయులు, సిబ్బంది సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

## బాలల రక్షణలో ఫోక్సో చట్టం కీలకం నారాయణపేట జిల్లా ఎస్పీ.



మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.

బాలల రక్షణలో ఫోక్సో చట్టం కీలకమని నారాయణపేట ఎస్పీ డాక్టర్ వినీత్ శనివారం ప్రకటనలో తెలిపారు. ఫోక్సో చట్టంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, తల్లితండ్రులు తమ పిల్లల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు. పిల్లలపై జరిగే లైంగిక దాడులను అరికట్టేందుకు ప్రభుత్వం ఫోక్సో కఠినమైన చట్టాన్ని తీసుకొచ్చిందని చెప్పారు. పిల్లలపై లైంగిక దాడి, అత్యాచార యత్నం లాంటివి తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

# ఉమెన్ రైట్స్ పౌండేషన్ - మేడిది సుబ్బయ్య ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో - షీల్డ్ అవార్డులను అందించిన శాసనసభ్యులు

●శాంతియుతంగా కలిసి జీవించే అంతర్జాతీయ దినోత్సవ వేడుకలలో !

●ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు!

మనమహతి ప్రతినిధి:భ్రమరాంబతిరువూరు న్యూస్,మే.17

తిరువూరు పట్టణంలోని సూర్య రెస్టారెంట్ ఫంక్షన్ హాల్ నందు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ మరియు మేడిది సుబ్బయ్య ట్రస్ట్ వారి ఆధ్వర్యంలోనిర్వహించిన శాంతియుతంగా కలిసి జీవించే అంతర్జాతీయ దినోత్సవ వేడుకల్లో శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా



శాంతి,సామరస్యాలు నెలకొనాలని,మానవతా విలువలను ప్రతి ఒక్కరూ కాపాడాలని ఆకాంక్షించారు. సమాజంలో మనుషుల మధ్య అనుబంధాలు తగ్గిపోవడానికి సెల్‌ఫోన్ వినియోగం ఒక కారణంగా మారుతోందని, కుటుంబ సభ్యులతో మరియు సమాజంతో ప్రత్యక్ష సంబంధాలు పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రేమ,పరస్పర సహనం ఉంటేనే సమాజం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.

అనంతరం విద్య,వైద్యం, వ్యవసాయం తదితర రంగాల్లో పేద ప్రజలకు విశిష్ట సేవలు అందిస్తున్న ప్రముఖులను ఎమ్మెల్యే శాలువాలతో సత్కరించి,షీల్డులు అందజేసి అభినందించారు. సమాజ సేవలో ముందుండే వ్యక్తులను గుర్తించి ప్రోత్సహించడం ఎంతో అవసరమని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ సభ్యులు,మేడిది సుబ్బయ్య ట్రస్ట్ ప్రతినిధులు, వైద్యులు,విద్యావేత్తలు,రైతు నాయకులు,ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు,కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులపై ఏపిడి ఆకస్మిక తనిఖీ

మన మహతి న్యూస్ లక్ష్మీదేవి పల్లి

లక్ష్మీదేవి పల్లి మండలం లోతువాగు పంచాయతీలో జరుగుతున్న కుంట పూడికతీత పనులను ఉపాధి హామీ ఏపిడి విజయ భాస్కర్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. కూలీలకు పనుల కొలతలు, వేతనాలపై అవగాహన




కల్పించి, నిబంధనల ప్రకారం పని చేస్తే రూ. 307 వరకు వేతనం పొందవచ్చని తెలిపారు. అలాగే ఉదయం సాయంత్రం జి పి ఎస్ ఫోటోలు తీసుకోవాలని టి ఎ మరియు ఎఫ్ ఎ లకు సూచించారు.

ఈ కార్యక్రమంలో ఏపిడి విజయ భాస్కర్ రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ వెంకట్, ఈసీ సత్యనారాయణ, టి.ఎ. శ్రీనివాస్, సాయి రామ్, ఫీల్డ్ అసిస్టెంట్ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# కళలు విద్యార్థుల సృజనాత్మకతకు వేదిక: ఏ డి ఎస్. శంభు ప్రసాద్

మన మహతి న్యూస్ కొత్తగూడెం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలోని జిల్లా విద్యా శిక్షణ కేంద్రంలో విద్యా వారోత్సవాల సందర్భంగా జిల్లా స్థాయి కళలు, హస్తకళలు, సాంస్కృతిక కార్యక్రమాల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్. శంభు ప్రసాద్ మాట్లాడుతూ కళలు విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీస్తాయని, నిరంతర సాధనతో మంచి ప్రతిభ కనబర్చవచ్చని అన్నారు.

జిల్లాలోని వివిధ పాఠశాలల నుంచి 70 మంది విద్యార్థులు పాల్గొని డ్రాయింగ్, క్రాఫ్ట్, సాంస్కృతిక ప్రదర్శనల పోటీల్లో ప్రతిభ చాటారు. విజేతలకు బహుమతులు అందజేశారు.

సాంస్కృతిక ప్రదర్శనలు

ప్రథమ బహుమతి -- జడ్పీ ఉన్నత పాఠశాల, లక్ష్మీదేవిపల్లెకు చెందిన కే. సరస్వతి,ద్వితీయ బహుమతి -- కేజీబీవీ జూలూరుపాడు బృందం,తృతీయ బహుమతి -- జడ్పీ బాలికోన్నత పాఠశాల పాల్వంచకు చెందిన పి. జస్విత.

### డ్రాయింగ్ పోటీ

ప్రథమ బహుమతి -- బూర్గంపాడు రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థిని ఏ. రూపాదేవి,ద్వితీయ బహుమతి -- జడ్పీ ఉన్నత పాఠశాల గండుగులపల్లికి చెందిన టి. శ్రావ్య తృతీయ బహుమతి -- జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల పాల్వంచకు చెందిన డి. జనని




క్రాఫ్ట్ విభాగం

ప్రథమ బహుమతి -- బూర్గంపాడు రెసిడెన్షియల్ పాఠశాలకు చెందిన ఏ. సాయి మనస్వి

ద్వితీయ బహుమతి -- జడ్పీ ఉన్నత పాఠశాల కొత్తరాజులగుట్టకు చెందిన కే. భవ్యశ్రీ,తృతీయ బహుమతి -- జడ్పీ ఉన్నత పాఠశాల సుజాతనగర్‌కు చెందిన వి. అక్షర.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వ పరీక్షల సహాయ కార్యదర్శి ఎస్. మాధవరావు, జిల్లా బాలిక విద్య కోఆర్డినేటర్ జే. అన్నామని, జిల్లా సైన్స్ అధికారి బి. సంపత్ కుమార్, ప్రశాంత్ నగర్ సర్పంచ్ అజ్మీరా లైలా, మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు,

# టిప్పర్ ఢీకొని ఒకరి మృతి

మన మహతి. న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.




మక్తల్ పట్టణ కేంద్రం సమీపంలోని గొల్లపల్లి క్రాసింగ్ వద్ద ఒంద్రు మట్టితో వెళ్తున్న టిప్పర్ ఢీకొని వ్యక్తి మృతి చెందిన విషాదకర ఘటన చోటుచేసుకుంది. స్థానికుల వివరాలు.. మంతన్ గోడ్ గ్రామానికి చెందిన హనుమంతు అనే వ్యక్తి టీవీఎస్ ఎక్సెల్ బండిపై వెళు తున్న క్రమంలో ఆయనను మృత్యువు వెంటాడింది. రెండు కాళ్లపై టైర్లు ఎక్కడంతో తీవ్రంగా గాయపడి ప్రాణాలు విడిచాడు. దీంతో గ్రామంలో విషాదం నెలకొంది.

## ఇసుక రవాణాకు ఆన్లైన్ అనుమతులు ఇవ్వాలి: కలెక్టర్

మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట.



జిల్లాలోని పది రీచ్ల నుంచి 'మన ఇసుక-మన వాహనం' ద్వారా ఆన్లైన్ అనుమతులు ఇవ్వాలని కలెక్టర్ సీహెచ్ ప్రియాంక సూచించారు. శుక్రవారం నారాయణపేట కలెక్టరేట్లో నిర్వహించిన జిల్లాస్థాయి ఇసుక కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు. రీచ్ వద్ద 24 గంటల పాటు నిఘా ఏర్పాటు చేయాలని, అక్రమ రవాణా జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.




# అతిథిగా జాక్వెలిన్ మెరుపులు?

వైవిధ్యమైన పాత్రలతో ప్రయాణం చేసే కథా నాయిక యామీ గౌతమ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'నయా నవేలి'. బాలాజీ మోహన్ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రస్తుతం శరవేగంగా చిత్రీకరణ చేసుకుంటోన్న ఈ సినిమాలో అందాల తార జాక్వెలిన్ ఫెర్నాండెజ్ ప్రత్యేక పాత్రలో కనువిందు చేయనున్నట్లు సమాచారం. "జాక్వెలిన్ ఇందులో అతిథిగా కనిపించినా.. ఆమె పాత్ర కథాంశానికి కీలకంగా ఉండనుంది. ప్రస్తుతం ఈ విషయాన్ని చిత్రబృందం గోప్యంగా ఉంచుతున్నప్పటికీ.. ఇప్పటికే తన పాత్రకు సంబంధించిన చిత్రీకరణను పూర్తి చేసిందామె. ఇంతక ముందు జాక్వెలిన్, యామి.. 'భూత్ పోలీస్' చిత్రంలో కలిసి నటించారు" అని బాలీవుడ్ సన్నిహిత వర్గాలు తెలిపాయి. జానపద కథల నుంచి ప్రేరణ పొందిన హారర్ కామెడీగా దీన్ని తీర్చిదిద్దుతున్నారు. ఆనంద్ ఎల్.రాయ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. మరి ప్రత్యేక పాటలతో అలరించే జాక్వెలిన్.. ఈసారి అతిథిగా ఎలాంటి మ్యాజిక్ చేస్తుందో చూడాలంటే కొన్ని రోజులు వేచి చూడాల్సిందే.

# పెద్ది ట్రైలర్..జస్ట్ వావ్ అంటూ చిరు లీక్స్

## ముందే ట్రైలర్ చూసి ..బృందాన్ని ప్రశంసించిన చిరంజీవి





గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సన కాంబినేషన్‌లో ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న చిత్రం 'పెద్ది'పై అభిమానుల్లో భారీగా అంచనాలు ఉన్నాయి. ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. ఈ చిత్రం మే 18న విడుదల కాబోతున్న ట్రైలర్‌ను మెగాస్టార్ చిరంజీవి ముందే వీక్షించారు. ట్రైలర్ చూసిన అనంతరం ఆయన సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ, చిత్ర యూనిట్‌పై ప్రశంసల జల్లు కురిపించారు. ట్రైలర్ గురించి చిరంజీవి ట్వీట్ చేస్తూ.. ఇప్పుడే పెద్ది ట్రైలర్ చూశాను, జస్ట్ వావ్ అంతే! 3 నిమిషాల పాటు సాగిన ఈ ట్రైలర్ ప్యూర్ పవర్ ప్యాక్డ్‌గా ఉంది. చరణ్, బుచ్చిబాబు, రెహమాన్.. ఇలా ఒక్కొక్కరు తమ బెస్ట్ అవుట్‌పుట్ ఇచ్చారు. అందరూ కలిసి బాక్సాఫీస్‌ను రఫ్ఫాడించేశారు. ఈ సినిమా గురించి మనం ఎంత ఊహించుకున్నా, ఈ ట్రైలర్ దాన్ని మించి ఉంటుంది. ఇందులో ఎమోషన్, ఎలివేషన్, మ్యాడ్నెస్ అన్నీ నెక్స్ట్ లెవెల్‌లో ఉన్నాయి అని చిరు కొనియాడారు. ఎప్పటికప్పుడు తన సినిమాలకు లేదా చరణ్ సినిమాలకు సంబంధించిన ఆసక్తికర విషయాలను లీక్ చేస్తూ అభిమానులను అలరించే చిరంజీవి, ఈసారి కూడా తన అలవాటును రిపీట్ చేశారు. 'చాలా రోజులయ్యింది మీకు 'చిరు లీక్స్' ఇచ్చి' అంటూ సరదాగా వ్యాఖ్యానిస్తూ, పెద్ది ట్రైలర్‌లోని ఒక పవర్‌ఫుల్ డైలాగ్‌ను ఆయన లీక్ చేశారు. 'మీరందరూ నేను ఆడానని అనుకుంటున్నారు? నేను పోరాడాను సారు.. అంటూ ట్రైలర్‌లోని ఈ డైలాగ్ ఎంతో అద్భుతంగా ఉందంటూ మెగాస్టార్ ప్రశంసించారు. ఈ క్రమంలోనే దర్శకుడు బుచ్చిబాబుకు క్షమాపణలు చెబుతూ.. 'సారీ బుచ్చిబాబు.. ట్రైలర్ చూశాక కంట్రోల్ తప్పి లీక్ చేయాల్సి వచ్చింది' అంటూ చిరంజీవి చమత్కరించారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, వృద్ధి సినిమాస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ భారీ చిత్రం ట్రైలర్ మే 18న ప్రేక్షకుల ముందుకు రానుంది. మెగాస్టార్ స్వయంగా ఇచ్చిన ఈ రివ్యూతో మెగా అభిమానుల్లో, సినీ ప్రేక్షకుల్లో 'పెద్ది' ట్రైలర్‌పై అంచనాలు ఆకాశాన్ని తాకాయి.

# అనుపమ మరీచిక ట్రైలర్ విడుదల

టాలీవుడ్ యంగ్ హీరో విరాజ్ అశ్విన్, స్టార్ హీరోయిన్లు రెజీనా కాసాండ్రా, అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'మరీచిక'. సతీష్ కాసెట్టి ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా చిలకా ప్రోడక్షన్ బ్యానర్‌పై రాజీవ్ చిలకా, మేఘన చిలకా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. సస్పెన్స్, లవ్ అండ్ ఎమోషనల్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమా అధికారిక ట్రైలర్‌ను చిత్ర యూనిట్ తాజాగా విడుదల చేసింది. ఈ సినిమా




ట్రైలర్ చూస్తుంటే.. సస్పెన్స్ థ్రిల్లర్‌గా ఈ సినిమా రాబోతున్నట్లు తెలుస్తుంది. ఈ చిత్రానికి 'మ్యూజికల్ మాస్ట్రో ఇళయరాజా సంగీతం అందించడం విశేషం. ఆయన అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ట్రైలర్‌కు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. అద్భుతమైన కథాంశంతో వస్తున్న ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా మే 29న థియేటర్లలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు.



# క్రమశిక్షణ కలిగిన నటుడు విజయ్: మాళవిక

కోలీవుడ్ అగ్ర కథానాయకుడు, తమిళనాడు సీఎం విజయ్‌పై నటి మాళవిక మోహనన్ ప్రశంసలు కురిపించారు. విజయ్‌తో కలిసి మాస్టర్ సినిమాలో నటించిన ఆమె ఆయనతో తనకున్న స్నేహం గురించి తాజాగా ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. ఆ షూటింగ్‌లోనే విజయ్‌ను తొలిసారి కలిసినట్లు చెప్పారు. మాస్టర్' సినిమా మొదటిరోజు షూటింగ్‌లోనే చాలా కష్టమైన సీన్ చేయాల్సి వచ్చింది. నా డైలాగ్స్ మీదే దృష్టిపెట్టాను. ఆయన మాత్రం ఎలాంటి కష్టమైన సీన్‌లో నటించాల్సి వచ్చినా చాలా ప్రశాంతంగా ఉంటారు. ప్రతి విషయాన్ని గమనిస్తూ పూర్తిగా పని పైనే ఫోకస్ చేస్తారు. చాలా సరదాగా ఉంటారు. ఎప్పుడు అవసరం వచ్చినా ఫోన్ చేయగలిగే స్వేచ్ఛ ఇచ్చారు. అంత పెద్ద స్టార్ అయినప్పటికీ అలా అందుబాటులో ఉండడం చాలా గొప్ప విషయం అని చెప్పారు. విజయ్ క్రమశిక్షణ తనపై ప్రభావం చూపిందని ఆమె అన్నారు. 'మోహన్‌లాల్, రజనీకాంత్, విజయ్ లాంటి సీనియర్ నటుల సినిమాల్లో పనిచేయడం వల్ల ఎన్నో విషయాలు నేర్చుకోవచ్చు. ఉదయం 7 గంటలకు కాల్‌షీట్ ఉంటే 6:55కే సెట్స్‌లో ఉంటారు. అలాంటి వారి వల్ల నిర్మాతలకు డబ్బు వృథా కాదు అని తెలిపారు. 'మాస్టర్' సినిమాలో విజయ్‌తో కలిసి డ్యాన్స్ చేసే అవకాశం రాలేదని సరదాగా ఇప్పటికీ ఆయనతో చెబుతుంటానని మాళవిక నవ్వుతూ చెప్పారు.

# కొన్ని చిత్రాలు నాకో పీడకల

నేటి కాలంలో నిజాన్ని మరీ ఎక్కువగా మాట్లాడితే సినిమా కూడా ఆగిపోయే పరిస్థితులు కనిపిస్తున్నాయని అంటోంది బాలీవుడ్ కథానాయిక సోనాక్షి సిన్హా. వైవిధ్యమైన కథలతో ఇటు వెండితెరపై.. మరోవైపు ఓటీటీ వేదికగానూ సత్తా చాటుతున్న నాయికీమె. త్వరలో ఈ భామ.. నటి జ్యోతికతో కలిసి 'సిస్టమ్' అనే లీగల్ డ్రామాతో అమెజాన్ ప్రైమ్ వేదికగా అలరించడానికి సన్నద్ధమవుతోంది. ఈ నేపథ్యంలోనే తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సోనాక్షి.. రాబోయే ఈ సినిమా, తన కెరీర్ ప్రారంభ రోజులు, పరిశ్రమ గురించి కొన్ని ఆసక్తికర విషయాల్ని పంచుకుంది.

"ఈ సినిమాలో నేను నేహా రాజ్‌వంశ్ అనే ప్రాసిక్యూటర్‌గా కనిపించనున్నా. తన విలువలు, సూత్రాల కోసం గట్టిగా నిలబడే మహిళ ఆమె. సరైనది సాధించడానికి పోరాడుతుంది. నేను ఇంతక ముందెప్పుడూ లాయర్ పాత్ర పోషించలేదు కాబట్టి.. ఇందులో న్యాయవాదిగా నటించడం ఆసక్తికరంగా అనిపించింది. ఒక నటిగా కోర్టు సన్నివేశాల్లో నేను లీనమైపోయాను. ఇందులో నటి జ్యోతికతో కలిసి నటించడం ఓ ప్రత్యేక అనుభవం. అలాంటి అద్భుతమైన నటితో కలిసి పనిచేయడం వల్ల నాలోని నైపుణ్యాల్ని మరింత మెరుగు పరుచుకోనే అవకాశం వచ్చింది".



### క్లిష్ట సమయాల్లో ఉన్నాం

"ప్రస్తుత కాలంలో ఒక కథను నిజాయతీగా చెప్పడం చాలా కష్టమైపోతుంది. క్రియేటర్స్‌గా మనం క్లిష్టమైన సమయాల్లో ఉన్నాం. గతంలో ఉన్నంత స్వేచ్ఛ ఇప్పుడు మాకు లేదు. నిజాన్ని మాట్లాడటం ఇప్పుడు కష్టంగా మారింది. సమాజంలోని యథార్థమైన నిజాలను తెరపైకి తీసుకురావాలంటే భయపడాల్సిన వాతావరణం ఉంది. ప్రస్తుత పరిస్థితుల వల్ల కథలను ఎంచుకునేటప్పుడు దర్శకనిర్మాతలు కూడా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు. వివాదాలకు దూరంగా ఉండే ఇతివృత్తాల వైపే మొగ్గు చూపుతున్నారు. ఇప్పుడు రాబోయే 'సిస్టమ్' వ్యవస్థలోని లోసుగులను ప్రశ్నించేదే అయినా... ఇలాంటి కథలను ప్రజల్లోకి తీసుకెళ్లడం ఇప్పుడున్న పరిస్థితుల్లో ఒక సవాల్‌తో కూడుకున్న పని".

### తప్పు చేసినా ముందుకు సాగడమే

"కొన్ని ప్రాజెక్టులు నాకు పీడకలల్ని, పశ్చాత్తాపాన్ని మిగిల్చాయి. ఆ చిత్రం కథ, పాత్ర బాగుందని భావించి మీరు దానిలో భాగమవుతారు. కానీ ఆ తర్వాత అది వేరే విధంగా రూపుదిద్దుకుంటుంది. షూటింగ్ జరుగుతున్న సమయంలో పరిస్థితులు మారిపోతాయి. దాంతో మీరు తీవ్ర అసంతృప్తికి లోనవుతారు. 'అసలు నేను దీన్ని ఎందుకు ఒప్పుకున్నాన'ని మదన పడతారు. మీకు అక్కడ ఉండాలనిపించదు. నా విషయంలో కూడా ఇటువంటి సంఘటనలు చాలానే జరిగాయి. అయినా నేను ఏ సినిమానూ వదులుకోను. నేను చేయాల్సిన పని ఏదైనా దాన్ని బాగా చేసి ముందుకు సాగాలి. జీవితంలో ప్రతి ఒక్కరూ తప్పులు చేస్తారు. మనం కూడా అంతే.. ముందుకు సాగిపోవడమే".

### దీనికి సోషల్ మీడియా ఓ కారణం

"నేను చిత్రపరిశ్రమకు వచ్చి 15ఏళ్లకు పైగానే అవుతుంది. అప్పటి నుంచి నా ప్రయాణాన్ని వెనక్కి తిరిగి చూసుకుంటే.. నేను సినీరంగంలోకి అడుగుపెట్టినప్పటితో పోలిస్తే.. ఇప్పుడు పరిశ్రమ చాలా మారిపోయింది. అందుకు సోషల్ మీడియా పెరుగుదల కూడా ఒక కారణమే. అప్పట్లో సోషల్ మీడియా ఉన్నప్పటికీ.. దాని ప్రభావం అంతగా ఉండకపోయేది. అందుకే నేను కాస్త అనుకూలమైన సమయంలోనే చిత్రపరిశ్రమకు వచ్చానని అనిపిస్తోంది. అనుభవం నన్ను మెరుగైన నిర్ణయాలు తీసుకునేలా తీర్చిదిద్దడమే కాకుండా ఒక వ్యక్తిగా నాలో మార్పును కూడా తీసుకువచ్చింది. నేను పని మొదలు పెట్టినప్పుడు అక్షరాలా ఒక పసిపాపను. అప్పటితో పోలిస్తే.. ఇప్పుడు నేను పూర్తిగా భిన్నమైన వ్యక్తిని".

# అగ్రతారల మూవీకి త్రిష దూరం

## కమల్, రజనీ సినిమాను తిరస్కరించినట్లు వార్తలు

వరుస సినిమాలతో సందడి చేస్తున్నారు నటి త్రిష. ఇప్పుడు ఆమెకు సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అగ్ర కథానాయకులు కమల్ హసన్ – రజనీకాంత్ కలిసి నటిస్తోన్న చిత్రంలో ఆమెను ఎంపిక చేసినట్లు గతంలో వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో రానున్న ఈ చిత్రం కోసం ఆమె భారీగా పారితోషికం తీసుకోనున్నట్లు కూడా ఎన్నో వార్తలు చక్కర్లు కొట్టాయి. అయితే, తమిళనాడు ఎన్నికల ఫలితాల అనంతరం త్రిష సినిమాల ఎంపికల్లోనూ ఎన్నో విషయాలు ఆలోచించి నిర్ణయాలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. అందులోభాగంగానే ఈ సినిమా కోసం ఏకంగా రూ.12 కోట్లు ఆఫర్ చేసినప్పటికీ ఇందులో నటించేందుకు ఆమె సుముఖత చూపించడం లేదని ఆంగ్ల మీడియాలో కథనాలు వస్తున్నాయి. కమల్ హాసన్ – రజనీకాంత్ 46 ఏళ్ల తర్వాత కలిసి నటిస్తుండడంతో ఈ ప్రాజెక్ట్‌పై అందరిలో ఆసక్తి నెలకొంది. వీరి స్థాయికి తగినట్లే అగ్రకథానాయికను ఎంపిక చేయాలని టీమ్ త్రిషను తీసుకోనుందని గతంలో వార్తలు వచ్చాయి. భారీ పారితోషికం ఆఫర్ చేసినప్పటికీ ఆమె దీన్ని రిజెక్ట్ చేయడం వెనక బలమైన కారణం ఉందని టాక్. ఈ సినిమాను ఉదయనిధి స్టాలిన్‌కు చెందిన రెడ్‌జెయింట్ నిర్మాణసంస్థ





తెరకెక్కించడంతో ఆమె తిరస్కరించినట్లు ఆంగ్ల మీడియా పేర్కొంది. అసలు త్రిష ఈ ప్రాజెక్ట్‌లో నటిస్తున్నారా లేదా అనే దానిపై అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. ఇక తాజాగా 'వీరభద్రుడు'లో లాయర్ ప్రీతిగా మెప్పించారు త్రిష. ప్రస్తుతం చిరంజీవికి జోడీగా 'విశ్వంభర'లో నటిస్తున్నారు. వశిష్ఠ దర్శకత్వంలో సోషియో ఫాంటసీ ఫిల్మ్‌గా రూపొందుతోంది.

Printed, Published & Owned by Boda prakash s/o krishna h.no 3-2 satyanarayana puram Edulapuram khammam rural Telanagana 507003 , Printed at Maddineni Nageshwara Rao , H.NO 1-17 18 , Svn Colony, Edulapuram, khammam rural Telanagana 507003, EDITOR : Boda prakash PH : 9000005078 & 9133935333 , RNI. NO TGTEL/26/A0372. EMAIL: manamahati@gmail.com